క్లుప్తంగా

ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరి

ఎంఈఓ రాంరెడ్డి



మురళీధర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్: ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరని ఎంఈఓ రాంరెడ్డి, తెలంగాణా మ్యాథమెటిక్స్ ఫోరం ప్రతినిధులు రవీందర్ గౌడ్, వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న మురళీధర్‌ను సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళీధర్ ఇదే పాఠశాలలో చదువుకొని ఇక్కడే ఉపాధ్యాయునిగా పని చేస్తూ రిటైర్‌మెంట్ కావడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు విజయరామారావు, వెంకటస్వామి, కోర్స్ డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి, జీహెచ్ఎమ్ వెంకటేశ్, గోపీనాథ్, ఆనంద్‌రావ్, కన్నయ్య, అనిల్‌కుమార్, సరస్వతి, మర్పల్లి రవి, పృథ్వీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ బోధనతో మేలు

పరిగి డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు



విద్యార్థులకు హెడ్‌సెట్లను అందజేస్తున్న అనిల్‌బాబు, ఎంఈఓ వెంకట్

దోమ: ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) విద్య ఎంతో మేలు చేకూరుస్తుందని పరిగి డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు పేర్కొన్నారు. గురువారం ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏఐ బోధనకు ఉపయోగపడే హెడ్‌సెట్లను ఎంఈఓ వెంకట్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్‌బాబు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఏఐ బోధన సంతోషించదగ్గ విషయమన్నారు. నేటి కాలంలో విద్యార్థులకు కంప్యూటర్‌విద్య ఎంతో అవసరమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌ను ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాబుచంద్, మేగ్యానాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, ముజీబ్, ఫరాహత్ బేగం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దీక్షను విజయవంతం చేయాలి

యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ శ్రీనివాస్



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అనంతగిరి: బీసీ రిజర్వేషన్ల సాధనకు చేపడుతున్న దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వికారాబాద్‌లోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ నెల 4, 5, 6 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురేందర్, కవిత, జాగృతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు దత్తాత్రేయరావు, మనోజ్‌కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు

పూడూరు: ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పరిగిలో చేపట్టిన జనహిత పాదయాత్రకు మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు భారీఎత్తున తరలివెళ్లారు. రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి, పార్టీ పటిష్టత, ప్రభుత్వ పని తీరును టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌తో కలిసి పరిశీలించనున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్, అజీంపటేల్, మండల అధ్యక్షుడు సురేందర్, ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, రమేశ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కొడంగల్: మండల పరిధిలోని చిట్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం ప్లేట్లు పంపిణీ చేశారు. కొడంగల్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో 25 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు సత్యసాయి భక్తులు శ్రీనివాస్ యాదవ్, దశరథ్‌లు తెలిపారు. ముందుగా చిట్లపల్లిలో ప్రారంభించారు. ప్రతీ రోజు కొన్ని పాఠశాలల చొప్పున మొత్తం 25 పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యకు దూరం

- ఇబ్బందుల్లో చిన్నారులు
- కొడంగల్ ప్రాజెక్టులో 14 టీచర్, 73 సహాయక సిబ్బంది పోస్టులు ఖాళీ
- భర్తీ చేయని ప్రభుత్వం



నంద్యానాయక్ తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

దౌల్తాబాద్ మండలంలోని దాపరిగూడెం గ్రామంలో కొన్నేళ్లుగా టీచర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆ కేంద్రంలో ఆయానే అన్ని పనులు చూసుకోవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నారులను ఆడిస్తూ సమయానుకూలంగా ఆమె భోజనం వడ్డించాలి. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పౌష్టికాహారం అందజేయాలి. ఈ కేంద్రంలో టీచరు లేకపోవడంతో చిన్నారులు పూర్వ విద్యకు దూరమౌతున్నారు. కొడంగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 273 కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో 14 టీచర్లు, 73 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్నేళ్లుగా పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టలేదు. ఫలితంగా టీచర్లు లేని కేంద్రాల్లో చిన్నారులు పూర్వ విద్యకు దూరమౌతున్నారు. ఆయా కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తిని కాసేపు ఆడుకుని వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉండగా ఆయమ్మ లేని కేంద్రాల్లో టీచర్లు సొంత ఖర్చులతో సహాయకురాలిని నియమించుకుంటున్నారు. ఇది టీచర్లకు భారంగా మారినప్పటికీ తప్పడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీచర్లు, ఆయమ్మలు లేక అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారు.

ఇన్‌ఛార్జిలతో..

అంగన్‌వాడీ టీచర్లు లేని కేంద్రాలకు సమీపంలోని టీచర్లను ఇన్‌ఛార్జిలుగా నియమిస్తున్నారు. సదరు టీచర్లు తమ వీలును బట్టి వారానికి రెండు రోజుల పాటు సమయాన్ని కేటాయించి విధులు చేపడుతున్నారు. అదనపు విధుల వల్ల అత్యవసర సమయాల్లో సెలవులు కూడా తీసుకోలేని పరిస్థితి నెలకొందని వారు చెబుతున్నారు.

రికార్డుల నిర్వహణలో ఇబ్బందులు

ప్రతి కేంద్రంలో 14 రకాల ప్రింటర్ రిజిస్టర్లను నిర్వహించాల్సి ఉంటుంది. దీంతో పాటు కొన్ని రకాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. హాజరు పట్టిక, నెలలో నిర్వహించే కార్యక్రమాలు, లబ్ధిదారుల పౌష్టికాహారం చిన్నారుల ఆరోగ్య వివరాల నమోదు చేయాలి. ఉన్న కేంద్రంతో పాటు ఇన్‌ఛార్జి సెంటర్లకు సంబంధించి 14 రకాల రికార్డులు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం టీచర్లకు అదనపు భారంగా మారుతోంది.

> **అధికారులకు నివేదించాం**
>
> మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్లు, ఆయాల పోస్టుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వ ఆదేశాలతో నోటిఫికేషన్ జారీ చేస్తే భర్తీ ప్రక్రియను చేపట్టే వీలు ఉంటుంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. అక్కడ అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తనిఖీ చేస్తున్నాం.
>
> – మంజుల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, దౌల్తాబాద్

చదవడం, రాయడం రావాలి

మండల విద్యాధికారి మల్లేశం



ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంఈఓ మల్లేశం

మోమిన్‌పేట: ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం రావాలని మండల విద్యాధికారి మల్లేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి కనీస సామర్థ్యాలు వచ్చి ఉండాలన్నారు. ప్రాథమిక దశలో నేర్పించేవే విద్యార్థులకు గట్టి పునాదిగా ఉంటుందని ఆయన సూచించారు. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు రావాలని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక దశలో ఇవి రాకపోతే భవిష్యత్‌లో నేర్చుకోవడం చాలా కష్టమౌతుందన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు నూతన సాంకేతిక పద్ధతిలో బోధించేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. సామర్థ్యాల ఆధారంగా విద్యార్థుల నుంచి అభ్యాసన ఫలితాలను రాబట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం ఖాయం

కోట్‌పల్లి మండల అధ్యక్షుడు అనిల్



కొత్తపల్లిలో నియామక ప్రతం అందజేస్తున్న అనిల్

బంట్వారం: బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం ఖాయమని కోట్‌పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ పేర్కొన్నారు. గురువారం కోట్‌పల్లి మండలంలోని నాగసాన్‌పల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం, బలగమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. ఎవ్వరు కూడా అధైర్య పడొద్దని భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనన్నారు.

నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా..

గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్‌రెడ్డి (నాగసాన్‌పల్లి), సంగమేశ్ (కొత్తపల్లి) ఎన్నుకుని వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ రాంచంద్రారెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మాజీ ఏఎంసీ చైర్మెన్ మహేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహగర్జనను విజయవంతం చేయాలి



ప్రచార రథాలను ప్రారంభిస్తున్న నాగేశ్వర్‌రావు

వీహెచ్‌పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు


కొడంగల్ రూరల్: కొడంగల్ పట్టణంలో నిర్వహించనున్న జిల్లా మహాగర్జనను విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు, అందే రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహాగర్జన ప్రచార రథాలను గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2వ తేదీన కొడంగల్ పట్టణంలోని మురారి ఫంక్షన్‌హాల్లో ఉదయం 10గంటలకు సభ ప్రారంభం కానున్నట్లు తెలిపారు. వికలాంగులకు రూ.4వేల నుంచి 6వేలకు, వృద్ధులకు, వితంతువులకు, అత్యంత తీవ్రమైన రోగగ్రస్తులకు రూ.15వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు, ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ట నాగేంద్రబాబు, రాష్ట్ర నాయకులు బొర్రా భిక్షపతి, దేవదాస్, నరసింగరావు, ఇనుముల నర్సన్న, ఎలీషా, సుధాకర్, బైరపాక శివ, చిరంజీవి, జిల్లా నాయకులు ప్రవీణ్‌ప్రకాశ్, అంజి మల్కప్ప తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: సింహగర్జన సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ కోరారు. మండలంలోని అచ్యుతాపూర్ గ్రామంలో వికలాంగులు, చేయూత పింఛన్‌దారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వికలాంగుల పెన్షన్ రూ.4వేల నుంచి రూ.6వేలకు, చేయూత పింఛను రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచాలనే డిమాండ్‌తో ఈ సభ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూర్యప్రకాశ్, బాలు, నవీన్, బాలరాజ్, అమృతమ్మ, యశోద, నర్సమ్మ, మల్లమ్మ, లక్ష్మీ, రాజు, సందీప్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తుండిపోతాయి

సినిమా సెన్సార్‌బోర్డు సభ్యుడు మల్లేశ్‌పటేల్



ఉద్యోగ విరమణ పొందిన మల్లయ్యను సన్మానిస్తున్న మల్లేశ్‌పటేల్ తదితరులు

పూడూరు: ప్రభుత్వ ఉద్యోగులు విధినిర్వహణలో చేసిన సేవలే గుర్తుండిపోతాయని సినిమా సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్‌పటేల్ పేర్కొన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి మల్లయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ సర్వసాధారణమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కొడంగల్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ అర్జున్‌కుమార్, ఏఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కొడంగల్‌లో 11 కేవీ లైన్ పనుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఉడిమేశ్వరం, అప్పాయిపల్లి, మిషన్ భగీరథ, కొడంగల్ టౌన్, పర్సాపూర్, గుండ్లకుంట, పాత కొడంగల్, కొండారెడ్డిపల్లి గ్రామాలకు కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు దీన్ని గ్రహించి తమకు సహకరించాలని వారు కోరారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు కొట్టివేత

కొడంగల్: నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నాయకులపై గత ప్రభుత్వంలో పెట్టిన కేసును గురువారం కొడంగల్ న్యాయస్థానం కొట్టివేసింది. 2021లో జరిగిన సంఘటనలో కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు కేసు నమోదయ్యాయన్నారు. వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి గురువారం తమ కేసును కొట్టి వేసిందన్నరు. కేసు నమోదు అయిన వారిలో మహ్మద్ యూసూఫ్, నందారం ప్రశాంత్, కృష్ణంరాజు, ఆనంద్‌రెడ్డి, బోడి వెంకట్‌రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, వెంకట రాములుగౌడ్, సత్యపాల్, జయకృష్ణ, మల్లేష్, శంకర్‌నాయక్, వెంకట్‌రెడ్డి, హన్మంత్ ఉన్నారు. ఈ కేసును కొట్టివేయడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

క్షయపై అప్రమత్తంగా ఉండాలి

బంట్వారం: క్షయపై అప్రమత్తంగా ఉండాలని కోట్‌పల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మేఘన పేర్కొన్నారు. టీబీ ముక్త్‌భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం రాంపూర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడారు. టీబీ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురిని వ్యాధి నిర్ధారణ పరీక్షలకు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఖయాం, ఎంఎల్‌హెచ్‌పీ దివ్య, స్థానిక ఏఎన్ఎం అంజలి, ఎల్టీ నర్సింహా, ఆశా వర్కర్లు విజయ, శోభారాణి, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

3న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మర్పల్లి: పట్లూరు గ్రామంలో ఈ నెల 3 తేదీన నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు రాజు మాజీ సర్పంచులు అశోక్, సురేశ్ పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. విగ్రహ ఆవిష్కరణను పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ తరలిరావాలని వారు కోరారు. విగ్రహావిష్కరణ కోసం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మధుకర్ తనవంతుగా రూ. 51,000 విరాళాన్ని నిర్వాహక కమిటీకి అందజేశారు.

ఎవరి పేర్లు ఎక్కనున్నాయో?

రానున్న ఎన్నికల సందర్భంగా స్థానికుల చర్చ

బొంరాస్‌పేట: మండల, జిల్లా ప్రాదేశిక సభ్యులను ఎన్నుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న తరుణంలో రాజకీయ పార్టీల నాయకులు ఎవరికీ వారే గెలుపుపై ఉవ్విళ్లూరుతున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల బరిలో దిగి, గెలిచెదెవరో, ఓడెదెరోనని చర్చించుకుంటున్నారు. చివరకు మండల రాజకీయ చరిత్రలో ఈ సారి గెలిచి ఎవరు నిలుస్తారోనని మాట్లాడుకుంటున్నారు. మండల కార్యాలయానికి నిత్యం వచ్చి వెళ్తున్న స్థానికులు, నాయకులు ఎంపీడీఓ కార్యాలయంలోని ఖాళీ బోర్డులను చూసి వాటిపై ఎవరి పేర్లు ఎక్కనుందోనని సరదాగా చర్చించుకుంటున్నారు.

హస్నాబాద్ అభివృద్ధికి కృషి

కొడంగల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్



తెలుగు వాడలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

దుద్యాల్: హస్నాబాద్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని కొడంగల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలో రూ.7.50లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు హైమాస్ట్ లైట్లను, తెలుగు వాడలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేశ్, గ్రామ అధ్యక్షుడు భీములుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. తెలుగు వాడలో కొన్ని సంవత్సరాలుగా లోవోల్టేజ్ సమస్యతో కాలనీ వాసుల ఇబ్బందులను గుర్తించి 100 హెచ్‌పీ సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించామన్నారు. ప్రతీ వీధికి ఒక హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ వెంకట్‌రాములు, నాయకులు ఆంజనేయులు, బండారి నర్సిములు, వెంకటయ్య గౌడ్, రాజు, నర్సిములు, గోవర్ధన్, వెంకటయ్య, మైమూద్, సంజీవ, రాములు, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ వినియోగించుకోవాలి



ఎమ్మార్సీలో ప్రత్యేక విద్యార్థులకు ఫిజియో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఫిజియో డాక్టర్ శ్రీకాంత్

యాలాల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రతీవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును ప్రత్యేక విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగించుకోవాలని ఫిజియో డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీడబ్ల్యూఎస్ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతీ గురువారం మండల కేంద్రంలో ఫిజియో క్యాంపును ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థులను ఫిజియో క్యాంపుకు తీసుకువచ్చే తల్లిదండ్రులకు ప్రతీసంవత్సరం రూ.5,500 ఎస్కార్ట్ అలవెన్సు ఇస్తుందన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి తమ విద్యార్థులను ఫిజియో క్యాంపుకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీ షష్టీదేవి, ప్రత్యేక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ఎంపీఓ సుశీల్‌కుమార్



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీఓ సుశీల్‌కుమార్

తాండూరు రూరల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేయించాలని ఎంపీఓ సుశీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం తాండూరు మండల ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. గ్రామంలో పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాల్వల్లో చెత్తను తొలగించి, డంపింగ్‌యార్డ్‌కు తరలించాలన్నారు. దోమలు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పేర్కొన్నారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణచుట్టూ చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాల్లో తప్పులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



దోమ: బొంపల్లిలో రేషన్‌కార్డుల ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ఎంపీడీఓ గ్యామా, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు తదితరులు

ఎంపీడీఓ గ్యామా, డీప్యూటీ తహసీల్దార్ నర్సింహులు

దోమ: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని ఎంపీడీఓ గ్యామా, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు పేర్కొన్నారు. గురువారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్‌లను పంచాయతీ కార్యదర్శి మీన, గ్రామ కాంగ్రెస్ నేతలతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మెరుగైన పాలనను అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుడిసే రాములు, హైమద్, చాకలి భాస్కర్, మైను, ఇంతియాజ్, ఖలీల్, ముబెర్, సందభీమయ్య, బ్యాగరి యాదయ్య, ఉదన్‌రావుపల్లి యాదయ్య, నందం, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కుల్కచర్ల: కాంగ్రెస్‌తోనే పేదల కలలు సాకరమవుతాయని కుల్కచర్ల మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో నూతన రేషన్‌కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పదేళ్లలో ఏ ప్రభుత్వం కూడా నిరుపేదల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దవరి రవి, రాజిరెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దశరథం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కృషిచేయండి




మాట్లాడుతున్న అబ్దుల్‌వాహబ్

హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అబ్దుల్‌వాహబ్

కొడంగల్ రూరల్: మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేయాలని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్‌వాహబ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల పేదరిక స్థాయిని దృష్టిలో పెట్టుకొని పార్టీలకతీతంగా అర్హులైన మైనార్టీ కుటుంబాలకు ఇంద్ర డెయిరీ/షిప్ ఫార్మింగ్ పైలెట్ ప్రాజక్టును అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పైలెట్ ప్రాజక్టు పరిమితులను విస్తరిస్తూ 50శాతం లబ్ధిదారులకు అందేలా కొత్త ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ వసీమ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మహ్మద్ ముస్తాఫా, పట్టణ కన్వీనర్ మహ్మద్ రఫీ, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల కన్వీనర్లు మహ్మద్ హకీమ్, మహ్మద్ ఆయాబ్, కార్యవర్గ సభ్యులు మహ్మద్ ఫర్హాద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధన చేయాలి

మండల వైద్యాధికారి కిరణ్ గౌడ్



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి కిరణ్ గౌడ్

కుల్కచర్ల: విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు పౌష్టికాహారాన్ని వడ్డించాలని కుల్కచర్ల మండల వైద్యాధికారి కిరణ్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం ముజాహిద్‌పూర్ గ్రామంలోని మోడల్ స్కూల్, గిరిజన వసతిగృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండొదన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరి

ఎంఈఓ రాంరెడ్డి



మురళీధర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్: ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరని ఎంఈఓ రాంరెడ్డి, తెలంగాణా మ్యాథమెటిక్స్ ఫోరం ప్రతినిధులు రవీందర్ గౌడ్, వేణుగోపాల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న మురళీధర్‌ను సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురళీధర్ ఇదే పాఠశాలలో చదువుకొని ఇక్కడే ఉపాధ్యాయునిగా పని చేస్తూ రిటైర్‌మెంట్ కావడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు విజయరామా రావు, వెంకటస్వామి, కోర్స్ డైరెక్టర్ మురళీ ధర్‌రెడ్డి, జీహెచ్‌ఎమ్ వెంకటేశ్, గోపీనాథ్, ఆనంద్‌రావ్, కన్నయ్య, అనిల్‌కుమార్, సరస్వ తి, మర్పల్లి రవి, పృథ్వీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ బోధనతో మేలు

పరిగి డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు



విద్యార్థులకు హెడ్‌సెట్లను అందజేస్తున్న అనిల్‌బాబు, ఎంఈఓ వెంకట్

దోమ: ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్(ఏఐ) విద్య ఎంతో మేలు చేకూరుస్తుందని పరిగి డిప్యూటీ తహ సీల్దార్ అనిల్‌బాబు పేర్కొన్నారు. గురువారం ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏఐ బోధనకు ఉపయోగపడే హెడ్‌సెట్లను ఎం ఈఓ వెంకట్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్‌బాబు మాట్లా డుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఏఐ బోధన సం తోషించదగ్గ విషయమన్నారు. నేటి కాలంలో విద్యార్థులకు కంప్యూటర్‌విద్య ఎంతో అవసర మన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌ను ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాబుచంద్, మేఘ్యానాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, ముజీబ్, ఫరాహత్ బేగం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దీక్షను విజయవంతం చేయాలి

యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ శ్రీనివాస్



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అనంతగిరి: బీసీ రిజర్వేషన్ల సాధనకు చేపడు తున్న దీక్షను విజయవంతం చేయాలని యునై టెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వికారాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో దీక్షకు సంబంధిం చిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈ నెల 4, 5, 6 తేదీల్లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న 72 గంటల నిరాహార దీక్షను విజ యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు సురేందర్, కవిత, జాగృతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయ కులు దత్తాత్రేయరావు, మనోజ్‌కుమార్, ఆనం ద్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు

పూడూరు: ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పరిగిలో చేపట్టిన జనహిత పాదయాత్రకు మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు భారీఎత్తున తరలివెళ్లారు. రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాల్లో నిర్వహి స్తున్న అభివృద్ధి, పార్టీ పటిష్టత, ప్రభుత్వ పని తీరును టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌ డ్‌తో కలిసి పరిశీలించనున్నారు. ఈ కార్యక్ర మంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పట్లోళ్ల రఘునాథ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, డీసీసీ కార్య దర్శులు పెంటయ్య, శ్రీనివాస్, అజీంపటేల్, మండల అధ్యక్షుడు సురేందర్, ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, రమేశ్‌కుమార్, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కొడంగల్: మండల పరిధిలోని చిట్లపల్లి ప్రాథ మిక పాఠశాల విద్యార్థులకు గురువారం ప్లేట్లు పంపిణీ చేశారు. కొడంగల్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో 25 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయాలని నిర్ణ యించినట్లు సత్యసాయి భక్తులు శ్రీనివాస్ యాదవ్, దశరథ్‌లు తెలిపారు. ముందుగా చిట్లపల్లిలో ప్రారంభించారు. ప్రతీ రోజు కొన్ని పాఠశాలల చొప్పున మొత్తం 25 పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యకు దూరం

- ఇబ్బందుల్లో చిన్నారులు
- కొడంగల్ ప్రాజెక్టులో 14 టీచర్, 73 సహాయక సిబ్బంది పోస్టులు ఖాళీ
- భర్తీ చేయని ప్రభుత్వం



నంద్యానాయక్ తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

దౌల్తాబాద్: మండలంలోని దాపరిగూడెం గ్రామంలో కొన్నేళ్లుగా టీచర్ పోస్టు ఖాళీగా ఉం ది. ఆ కేంద్రంలో ఆయానే అన్ని పనులు చూసుకో వలసిన పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నారులను ఆడిస్తూ సమయానుకూలంగా ఆమె భోజనం వడ్డించాలి. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారు లతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పౌష్టికాహారం అందజేయాలి. ఈ కేంద్రంలో టీచరు లేకపోవడంతో చిన్నారులు పూర్వ విద్యకు దూరమౌతున్నారు. కొడంగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 273 కేంద్రాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో 14 టీచర్లు, 73 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొన్నేళ్లుగా పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టలేదు. ఫలితంగా టీచర్లు లేని కేంద్రాల్లో చిన్నారులు పూర్వ విద్యకు దూరమౌతున్నారు. ఆయా కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తిని కాసేపు ఆడుకుని వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉం డగా ఆయమ్మ లేని కేంద్రాల్లో టీచర్లు సొంత ఖర్చులతో సహాయకురాలిని నియమించుకుంటు న్నారు. ఇది టీచర్లకు భారంగా మారినప్పటికీ తప్పడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీచర్లు, ఆయమ్మలు లేక అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ విషయాన్ని పట్టించుకునే అధికారులు కరువయ్యారు.

ఇన్‌ఛార్జిలతో..

అంగన్‌వాడీ టీచర్లు లేని కేంద్రాలకు సమీపంలోని టీచర్లను ఇన్‌ఛార్జిలుగా నియమిస్తున్నారు. సదరు టీచర్లు తమ వీలును బట్టి వారానికి రెండు రోజుల పాటు సమయాన్ని కేటాయించి విధులు చేపడుతు న్నారు. అదనపు విధుల వల్ల అత్యవసర సమ యాల్లో సెలవులు కూడా తీసుకోలేని పరిస్థితి నెలకొందని వారు చెబుతున్నారు.

రికార్డుల నిర్వహణలో ఇబ్బందులు

ప్రతి కేంద్రంలో 14 రకాల ప్రింటర్ రిజిస్టర్లను నిర్వ హించాల్సి ఉంటుంది. దీంతో పాటు కొన్ని రకాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. హాజరు పట్టిక, నెలలో నిర్వహించే కార్యక్రమాలు, లబ్ధి దారుల పౌష్టికాహారం చిన్నారుల ఆరోగ్య వివరాల నమోదు చేయాలి. ఉన్న కేంద్రంతో పాటు ఇన్‌ఛార్జి సెంటర్లకు సంబంధించి 14 రకాల రికార్డులు ఆన్ లైన్‌లో నమోదు చేయడం టీచర్లకు అదనపు భారంగా మారుతోంది.

> **అధికారులకు నివేదించాం**
>
> మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్లు, ఆయాల పోస్టుల వివరాలను ఉన్నతాధికా రులకు నివేదించాం. ప్రభుత్వ ఆదేశాలతో నోటిఫికే షన్ జారీ చేస్తే భర్తీ ప్రక్రియను చేపట్టే వీలు ఉం టుంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్ప టికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. అక్కడ అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తనిఖీ చేస్తున్నాం.
>
> – మంజుల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, దౌల్తాబాద్

చదవడం, రాయడం రావాలి

మండల విద్యాధికారి మల్లేశం



ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంఈఓ మల్లేశం

మోమిన్‌పేట: ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం రావాలని మండల విద్యాధికారి మల్లేశం పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠ శాలలో కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి కనీస సామర్థ్యాలు వచ్చి ఉండాలన్నారు. ప్రాథమిక దశలో నేర్పించేవే విద్యార్థులకు గట్టి పునాదిగా ఉం టుందని ఆయన సూచించారు. కూడికలు, తీసి వేతలు, గుణకారాలు, భాగహారాలు రావాలని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక దశలో ఇవి రాక పోతే భవిష్యత్‌లో నేర్చుకోవడం చాలా కష్టమౌతుం దన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఉపాధ్యా యులకు నూతన సాంకేతిక పద్ధతిలో బోధించేం దుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. సామ ర్థ్యాల ఆధారంగా విద్యార్థుల నుంచి అభ్యాసన ఫలి తాలను రాబట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు రాజ్‌కుమార్, శ్రీనివాస్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పూర్వ వైభవం ఖాయం

కోట్‌పల్లి మండల అధ్యక్షుడు అనిల్



కొత్తపల్లిలో నియామక ప్రతం అందజేస్తున్న అనిల్

బంట్వారం: బీఆర్‌ఎస్‌కు పూర్వ వైభవం ఖాయమని కోట్‌పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ పేర్కొన్నారు. గురువారం కోట్‌పల్లి మం డలంలోని నాగసాన్‌పల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వ హించి గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పార్టీ బలోపే తానికి కార్యకర్తలే బలం, బలగమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. ఎవ్వరు కూడా అధైర్య పడొద్దని భవిష్యత్ అంతా బీఆర్‌ఎస్‌దేనన్నారు.

నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా..

గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్‌రెడ్డి (నాగసాన్‌ప ల్లి), సంగమేశ్ (కొత్తపల్లి) ఎన్నుకుని వారికి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, సర్పంచుల సం ఘం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ మహేం దర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

సింహగర్జనను విజయవంతం చేయాలి



ప్రచార రథాలను ప్రారంభిస్తున్న నాగేశ్వర్‌రావు

వీహెచ్‌పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు


కొడంగల్ రూరల్: కొడంగల్ పట్టణంలో నిర్వహిం చనున్న జిల్లా మహాగర్జనను విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ గౌరవ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్‌రావు, అందే రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో మహాగర్జన ప్రచార రథాలను గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ 2వ తేదీన కొడంగల్ పట్టణంలోని మురారి ఫంక్షన్‌హాల్లో ఉదయం 10గంటలకు సభ ప్రారంభం కానున్నట్లు తెలి పారు. వికలాంగులకు రూ.4వేల నుంచి 6వేలకు, వృద్ధులకు, వితంతువులకు, అత్యంత తీవ్రమైన రోగగ్రస్తులకు రూ.15వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు, ఎంఎస్పీ జాతీయ నాయకులు సొట్ల నాగేంద్రబాబు, రాష్ట్ర నాయకులు బొర్రా భిక్షపతి, దేవదాస్, నరసింగరావు, ఇను ముల నర్సన్న, ఎలీషా, సుధాకర్, బైరపాక శివ, చిరంజీవి, జిల్లా నాయకులు ప్రవీణ్‌ప్రకాశ్, అంజి మల్కప్ప తదితరులు పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల: సింహగర్జన సన్నాహక సభను విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ మాదిగ కోరారు. మండలంలోని అచ్యుతా పూర్ గ్రామంలో వికలాంగులు, చేయూత పింఛ న్‌దారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..వికలాంగుల పెన్షన్ రూ.4వేల నుంచి రూ.6వేలకు, చేయూత పింఛను రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచాలనే డిమాం డ్‌తో ఈ సభ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి డప్పు మహేం దర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూర్యప్ర కాశ్, బాలు, నవీన్, బాలరాజ్, అమృతమ్మ, యశోద, నర్సమ్మ, మల్లమ్మ, లక్ష్మీ, రాజు, సందీప్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తుండిపోతాయి

సినిమా సెన్సార్‌బోర్డు సభ్యుడు మల్లేశ్‌పటేల్



ఉద్యోగ విరమణ పొందిన మల్లయ్యను సన్మానిస్తున్న మల్లేశ్‌పటేల్ తదితరులు

పూడూరు: ప్రభుత్వ ఉద్యోగులు విధినిర్వహణలో చేసిన సేవలే గుర్తుండిపోతాయని సినిమా సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్‌పటేల్ పేర్కొన్నారు. గురు వారం పూడూరు మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి మల్లయ్య ఉద్యోగ విరమణ సంద ర్భంగా పూల మాలలు వేసి శాలువా కప్పి సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ సర్వసాధారణమ న్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కొడంగల్: మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ అర్జున్‌కుమార్, ఏఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కొడంగల్‌లో 11 కేవీ లైన్ పనుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఉడిమే శ్వరం, అప్పాయిపల్లి, మిషన్ భగీరథ, కొడం గల్ టౌన్, పర్సాపూర్, గుండ్లకుంట, పాత కొడంగల్, కొండారెడ్డిపల్లి గ్రామాలకు కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదా రులు దీన్ని గ్రహించి తమకు సహకరించాలని వారు కోరారు.

కాంగ్రెస్ నాయకులపై కేసు కొట్టివేత

కొడంగల్: నియోజకవర్గంలోని పలువురు కాం గ్రెస్ నాయకులపై గత ప్రభుత్వంలో పెట్టిన కేసును గురువారం కొడంగల్ న్యాయస్థానం కొట్టివేసింది. 2021లో జరిగిన సంఘటనలో కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన పోరాటం చేసినందుకు కేసు నమోదయ్యాయన్నారు. వాదోపవాదనలు విన్న న్యాయమూర్తి గురు వారం తమ కేసును కొట్టి వేసిందన్నరు. కేసు నమోదు అయిన వారిలో మహ్మద్ యూసూఫ్, నందారం ప్రశాంత్, కృష్ణంరాజు, ఆనంద్‌రెడ్డి, బోడి వెంకట్‌రెడ్డి, రెడ్డి శ్రీనివాస్, రాజశేఖ ర్‌రెడ్డి, వెంకట రాములుగౌడ్, సత్యపాల్, జయకృష్ణ, మల్లేష్, శంకర్‌నాయక్, వెంకట్ రెడ్డి, హన్మంత్ ఉన్నారు. ఈ కేసును కొట్టివేయ డంతో వారు సంతోషం వ్యక్తం చేశారు.

క్షయపై అప్రమత్తంగా ఉండాలి

బంట్వారం: క్షయపై అప్రమత్తంగా ఉండాలని కోట్‌పల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మేఘన పేర్కొన్నారు. టీబీ ముక్త్‌భారత్ అభియాన్‌లో భాగంగా గురువారం రాంపూర్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడారు. టీబీ లక్షణాలు, తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురిని వ్యాధి నిర్ధారణ పరీక్ష లకు వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపిం చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఖయూం, ఎంఎల్‌హెచ్‌పీ దివ్య, స్థానిక ఏఎస్‌ఎం అం జలి, ఎల్టీ నర్సింహ, ఆశా వర్కర్లు విజయ, శోభారాణి, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

3న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మర్పల్లి: పట్లూరు గ్రామంలో ఈ నెల 3 తేదీన నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహా విష్కరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకు లు రాజు మాజీ సర్పంచులు అశోక్, సురేశ్ పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. విగ్రహ ఆవిష్కరణను పార్టీలకతీ తంగా ప్రతిఒక్కరూ తరలిరావాలని వారు కోరా రు. విగ్రహావిష్కరణ కోసం జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మధుకర్ తనవంతుగా రూ. 51,000 విరాళాన్ని నిర్వాహక కమిటీకి అందజేశారు.

ఎవరి పేర్లు ఎక్కనున్నాయో?

రానున్న ఎన్నికల సందర్భంగా స్థానికుల చర్చ

బొంరాస్‌పేట: మండల, జిల్లా ప్రాదేశిక సభ్యు లను ఎన్నుకునేందుకు స్థానిక సంస్థల ఎన్ని కలు రానున్న తరుణంలో రాజకీయ పార్టీల నాయకులు ఎవరికీ వారే గెలుపుపై ఉవ్విళ్లూ రుతున్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల బరిలో దిగి, గెలిచెదెవరో, ఓడెదెరోనని చర్చిం చుకుంటున్నారు. చివరకు మండల రాజకీయ చరిత్రలో ఈ సారి గెలిచి ఎవరు నిలుస్తారోనని మాట్లాడుకుంటున్నారు. మండల కార్యాలయా నికి నిత్యం వచ్చి వెళ్తున్న స్థానికులు, నాయకులు ఎంపీడీఓ కార్యాలయంలోని ఖాళీ బోర్డులను చూసి వాటిపై ఎవరి పేర్లు ఎక్కనుం దోనని సరదాగా చర్చించుకుంటున్నారు.

హస్నాబాద్ అభివృద్ధికి కృషి

కొడంగల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్



తెలుగు వాడలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

దుద్యాల్: హస్నాబాద్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని కొడంగల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ పేర్కొన్నారు. గురువారం గ్రామంలో రూ.7.50లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు హైమాస్ట్ లైట్లను, తెలుగు వాడలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మల్లేశ్, గ్రామ అధ్యక్షుడు భీములుతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. తెలుగు వాడలో కొన్ని సంవ త్సరాలుగా లోవోల్టేజ్ సమస్యతో కాలనీ వాసుల ఇబ్బందులను గుర్తించి 100 హెచ్‌పీ సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించామ న్నారు. ప్రతీ వీధికి ఒక హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్‌మెన్ వెంకట్‌రాములు, నాయకులు ఆంజనే యులు, బండారి నర్సిములు, వెంకటయ్య గౌడ్, రాజు, నర్సిములు, గోవర్ధన్, వెంకటయ్య, మైమూద్, సంజీవ, రాములు, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ వినియోగించుకోవాలి



ఎమ్మార్సీలో ప్రత్యేక విద్యార్థులకు ఫిజియో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఫిజియో డాక్టర్ శ్రీకాంత్

యాలాల: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యా లయంలో ప్రతీవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపును ప్రత్యేక విద్యార్థుల తల్లిదండ్రులు సద్వి నియోగించుకోవాలని ఫిజియో డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఫిజియో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..సీడబ్ల్యూఎస్ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఇందులో భాగంగా ప్రతీ గురువారం మండల కేంద్రంలో ఫిజియో క్యాంపును ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థులను ఫిజియో క్యాంపుకు తీసుకువచ్చే తల్లి దండ్రులకు ప్రతీసంవత్సరం రూ.5,500 ఎస్కార్ట్ అలవెన్సు ఇస్తుందన్నారు. ఈ విషయాన్ని తల్లిదం డ్రులు గమనించి తమ విద్యార్థులను ఫిజియో క్యాంపుకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఐఈఆర్పీ షష్టీదేవి, ప్రత్యేక విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

ఎంపీఓ సుశీల్‌కుమార్



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీఓ సుశీల్‌కుమార్

తాండూరు రూరల్: సీజనల్ వ్యాధులు ప్రబలకుం డా సిబ్బంది ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రం చేయించాలని ఎంపీఓ సుశీల్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం తాండూరు మండల ఎంపీడీఓ కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. గ్రామంలో పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మురుగు కాల్వల్లో చెత్తను తొలగించి, డంపింగ్‌యా ర్డ్‌కు తరలించాలన్నారు. దోమలు నిల్వ ఉండే ప్రాం తాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పేర్కొన్నారు. పాఠ శాల, అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణచుట్టూ చెత్త, చెదారం లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాల్లో తప్పులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



దోమ: బొంపల్లిలో రేషన్‌కార్డుల ప్రొసీడింగ్‌లను అందజేస్తున్న ఎంపీడీఓ గ్యామా, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు తదితరులు

ఎంపీడీఓ గ్యామా, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు

దోమ: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుందని ఎంపీడీఓ గ్యామా, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు పేర్కొన్నారు. గురు వారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామం లో నూతన రేషన్ కార్డుల ప్రొసీడింగ్‌లను పం చాయతీ కార్యదర్శి మీన, గ్రామ కాంగ్రెస్ నేతలతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సం క్షేమం దిశగా ముందుకు సాగుతుందన్నారు. ప్రజ లకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మెరుగైన పాలనను అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుడిసే రాములు, హైమద్, చాకలి భాస్కర్, మైను, ఇంతి యాజ్, ఖలీల్, ముబెర్, సందభీమయ్య, బ్యాగరి యాదయ్య, ఉదన్‌రావుపల్లి యాదయ్య, నందం, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

కుల్కచర్ల: కాంగ్రెస్‌తోనే పేదల కలలు సాకరమవు తాయని కుల్కచర్ల మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో నూతన రేషన్‌కార్డులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పదేళ్లలో ఏ ప్రభుత్వం కూడా నిరుపేదల సమస్యలు పట్టించు కోలేదన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దవరి రవి, రాజి రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దశరథం తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి కృషిచేయండి



మాట్లాడుతున్న అబ్దుల్‌వాహబ్

హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అబ్దుల్‌వాహబ్

కొడంగల్ రూరల్: మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేయాలని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్య క్షుడు అబ్దుల్‌వాహబ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలే కరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల పేదరిక స్థాయిని దృష్టిలో పెట్టుకొని పార్టీలకతీతంగా అర్హు లైన మైనార్టీ కుటుంబాలకు ఇంద్ర డెయిరీ/షిప్ ఫార్మింగ్ పైలెట్ ప్రాజక్టును అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పైలెట్ ప్రాజక్టు పరిమితులను విస్తరిస్తూ 50శాతం లబ్ధి దారులకు అందేలా కొత్త ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ వసీమ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మహ్మద్ ముస్తాఫా, పట్టణ కన్వీనర్ మహ్మద్ రఫీ, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల కన్వీనర్లు మహ్మద్ హకీమ్, మహ్మద్ ఆయూబ్, కార్యవర్గ సభ్యులు మహ్మద్ ఫర్హాద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యా బోధన చేయాలి

మండల వైద్యాధికారి కిరణ్ గౌడ్



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి కిరణ్ గౌడ్

కుల్కచర్ల: విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు పౌష్టికాహారాన్ని వడ్డించాలని కుల్కచర్ల మం డల వైద్యాధికారి కిరణ్ గౌడ్ పేర్కొన్నారు. గురు వారం ముజాహిద్‌పూర్ గ్రామంలోని మోడల్ స్కూల్, గిరిజన వసతిగృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండొదన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.